## బైబిలు పుస్తకాల ద్వారా

# లేఖనాల పరిశోధన

# యోహాను సువార్త



BibleProject

పుస్తక సారాంశం వీడియోలతో ఉపయోగం కోసం

Scan to watch

యోహాను_1-12

# లేఖనాల పరిశోధన

## యోహాను సువార్త యొక్క సారాంశం కొరకు ఉపాధ్యాయుల మార్గదర్శి


యోహాను సువార్త గ్రంథాన్ని వివరించడానికి మిమ్మల్ని మీరు సిద్ధపరచుకోడానికి ముందుగా యూట్యూబ్లోని బైబిల్ ప్రాజెక్ట్ వీడియోలలో "యోహాను సువార్త గ్రంథ సారాంశం" 1, 2 భాగాలు వీక్షించండి. వీడియోల వివరణ, వాటి వాక్యభాగాలు, చర్చకోసం ప్రశ్నలు, వీటన్నిటినీ తరువాతి పేజీలలో మీరు చూడవచ్చు. మీరు వాటిని వీక్షిస్తుండగానే, వాటిలోని దృశ్యరూపాలు యేయే అంశాలు, సందేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయో వాటిని వివరించడానికి మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోండి. మీరు నడిపించే గుంపువారి వయస్సు, సంస్కృతికి తగినట్లుగా మీ స్వంత మాటలతో వాటిని వివరించండి.

## "లేఖనాల పరిశోధన"కు స్వాగతం


యోహాను సువార్త అనే గ్రంథంపై ఈ అధ్యయనం "లేఖనాల పరిశోధన" అనే పెద్ద సంకలనంలో ఒక భాగం. బైబిల్ ప్రాజెక్ట్ బుక్ సమరీ ఆన్లైన్ వీడియోల లైబ్రరీలో నిర్మించబడి, ఇది ఆ పుస్తకం యొక్క నిర్మాణం, చిత్రీకరణ, దాని ఉద్దేశాలను గూర్చి వివరిస్తూనే యేసు దగ్గరకు మనల్ని నడిపించే విస్తృతమైన బైబిల్ గాథలో తన స్థానం ఏమిటో వెల్లడిస్తుంది. ఈ గ్రూపు అధ్యయన వనరులు వివిధ వయస్కుల వారి బైబిల్ పరిజ్ఞానానికి అనుకూలంగా ఉంటాయి. మీకు ఉన్న ప్రతి ప్రశ్నకు జవాబును చూపలేకపోవచ్చు గానీ అవి మీ జీవిత ప్రయాణంలో మిమ్మల్ని ముందుకు నడిపించడానికి మాత్రం సహాయకరంగా ఉంటాయి.

## బైబిలు పుస్తకాల సారాంశ వీడియోలు

2014లో ప్రవేశపెట్టబడిన బైబిల్ ప్రాజెక్ట్ పుస్తకాల సారాంశాలు డిజిటల్ యుగ విద్యార్జనలో ఒక సంచలనం సృష్టించాయి. సాధారణ సంభాషణలోని భాషను ఉపయోగించడం, అదే సమయంలో నమ్మకమైన బైబిల్ జ్ఞాన సముపార్జనతో కూడిన ఈ వీడియోలు, వీక్షించేవారు బైబిల్ని తమకై తాము చదివి అధ్యయనం చేయడానికి సహాయపడే జ్ఞానసంపదను, అంతర్దృష్టిని కలిగి ఉన్నాయి. వీడియోలు క్లుప్తంగా సూటియైన తలంపుల్ని అందించేవి అయినప్పటికీ అవి కొన్ని లోతైన సంక్లిష్టతను కలిగి ఉండవచ్చు. అలాంటివాటిని మరింత జాగ్రత్తగా అధ్యయనం చేసినప్పుడు అవి మనకు బాగా అర్థమవుతాయి. ఈ వీడియో సారాంశాలు ఇంగ్లీష్, ఇంకా 9 భారతీయ భాషలలో అందుబాటులో ఉన్నాయి.


యోహాను సువార్త
7 "నేనే"...
7 "నేనే".
1:20
6:20
8:24
8:28
8:58
13:19
18:5
7 సూచనలు
2-10 అద్భుత సూచకక్రియలు & వైరుధ్యాలు
13-17 యేసు చివరి మాటలు
1 పరిచయం
2-1 నాలుగు యూదా వ్యవస్థలు
11-12 లాజరును జీవింపజేయడం
21 ముగింపు
5-10 నాలుగు యూదా పండుగలు
18-20 యేసు మరణం & పునరుత్థానం

# లేఖనాల పరిశోధన



## యోహాను సువార్త యొక్క సారాంశము (1వ భాగము) వీడియోను చూడండి: 0:00-1:57

యోహాను సువార్త గ్రంథం. యేసు జీవితం గురించిన మొదటి వివరణల్లో ఇది ఒకటి. "యేసు ప్రేమించిన శిష్యుడు" అని పిలవబడే యేసుకు అతి సన్నిహితమైన ఒక శిష్యుడు దీనిని రాశాడని మనం ఈ గ్రంథం చివరి మాటల్లో గ్రహిస్తాం. ఈ కథ అంతటిలో అతడు చాలాసార్లు కనిపిస్తాడు కూడా. అతడు జెబెదయి కొడుకు, పన్నెండు మందిలో ఒకడైన యోహానేనా, లేక వేరొక యోహానా, అంటే ఆ కాలంలో యెరూషలేములో నివసించి, ఆ తరవాత సంఘంలో పెద్ద అయిన యోహాను అని పిలవబడిన వ్యక్తా అని వాదోపవాదాలు ఉన్నాయి.

అది ఎవరైనప్పటికీ, ఈ గ్రంథంలో అతని వ్యక్తిగత ప్రత్యక్ష సాక్ష్యం కనిపిస్తుంది. అతడు ఈ గ్రంథం చివరిలో చెప్పిన విధంగా ఒక ప్రత్యేకమైన ఉద్దేశంతో అద్భుతమైన విధంగా రచించబడింది. "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమునందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను" అని యోహాను చెప్పాడు. ఈ గ్రంథంలో మనం చదివే యేసు సత్యమైన వాడనీ, సజీవుడనీ, ఆయన మన జీవితాలను శాశ్వతంగా మార్చగల వాడనీ యోహాను నమ్మాడు.

ఈ గ్రంథం కూర్పు చాలా సుందరమైంది. దీని మొదటి సగభాగం ఒక పరిచయ గీతంతో, ఒక చిన్న కథతో ప్రారంభమైంది. ఆ తర్వాత యేసు జరిగించిన అనేక అద్భుతాలు, సూచకక్రియల గురించిన వృత్తాంతాలు చూస్తాం. అవి ముందుకు సాగే కొద్దీ వాటి చుట్టూ అనేక వివాదాలు చెలరేగాయి. లాజరును చావునుండి తిరిగి లేపడం అనే గొప్ప మహాత్కార్యంతో ఆ వివాదాలు పరాకాష్టకు చేరాయి. చివరికి ఇశ్రాయేలు పెద్దలు యేసును చంపడానికి నిర్ణయించారు.

దానితో ఈ గ్రంథం రెండో భాగంలో ప్రవేశిస్తాం. ఆ అధ్యాయాలు యేసు చివరి రాత్రి, తన శిష్యులతో ఆయన చివరి మాటలను వివరించాయి. ఆ తరవాత ఆయన బంధీ కావడం, తీర్పు, మరణం, పునరుత్థానం జరిగాయి. ఒక ఉపసంహారంతో ఈ గ్రంథం ముగుస్తుంది. ఈ వీడియోలో మనం మొదటి సగభాగాన్ని చదువుకుందాం. ఈ గ్రంథం రెండు భాగాల పరిచయంతో ప్రారంభమైంది.

## బైబిలు వివరణాత్మక చర్చ


**యోహాను 21:24, 20:30-31 చదవండి**
**చర్చించండి:** యోహాను ప్రకారం ఎవరు సువార్తను వ్రాసినట్లు నమ్ముతారు, మరియు ముగింపులో పేర్కొన్నట్లు పుస్తకం యొక్క ఉద్దేశ్యం ఏమిటి?

**యోహాను 11:45-53 చదవండి**
**చర్చించండి:** యోహాను సువార్త మొదటి భాగంలో జరిగిన ఏ ముఖ్యమైన సంఘటన గొప్ప వివాదాన్ని సృష్టించి, యేసును చంపాలనే నిర్ణయానికి దారితీసింది?

**యోహాను 20:1, 21:25 చదవండి**
**చర్చించండి:** పుస్తకం యొక్క ద్వితీయార్థంలో కీలకమైన అంశాలు ఏమిటి, మరియు యోహాను సువార్త ఎలా ముగుస్తుంది?


యోహాను సువార్త
రచయిత: "యేసు ప్రేమించిన శిష్యుడు"
13:23, 19:34-37, 20:2 చూడండి
జెబెదయి కుమారుడైన యోహాను!
పెద్ద అయిన యోహాను!
ఈ గ్రంథం ఉద్దేశం:
"యేసు దేవుని కుమారుడని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను."
(20:31)

# లేఖనాల పరిశోధన



## యోహాను సువార్త యొక్క సారాంశము (1వ భాగము) వీడియోను చూడండి: 1:57-3:37

మొదటి గీతంలోని “ఆదియందు వాక్యముండెను” అనే మాటలు ఆదికాండం గ్రంథంలో దేవుడు తన మాట ద్వారా సమస్తాన్నీ సృష్టించిన సందర్భం గురించిన ప్రస్తావన అని స్పష్టంగా గ్రహించవచ్చు. ఒక వ్యక్తి పేరు, ఆ వ్యక్తి మాటలు పేరు. అయితే ఆ మాటలు ఆ వ్యక్తి మనసుకు, చిత్తానికి ప్రతిరూపాలు. దేవుని వాక్కు దేవుని దగ్గర ఉంది (పేరుపేరు) అదే సమయంలో వాక్కు దేవుడై ఉన్నాడు (దైవత్వం) ఈ మాటలు మనం ఆలోచిస్తూ ఉండగానే, తరవాతి మాటల్లో ఈ దైవత్వం గల వాక్కు యేసుగా మానవుడయ్యాడు అని చదువుతాం. ఆ తరవాత యోహాను నిర్గమకాండంలోని ప్రస్తావనలు తీసుకొచ్చి మన మధ్య ఉండే దేవుని ప్రత్యక్ష గుడారం యేసే అని చెప్పాడు.

ఆ నిబంధన మందసం పైన ఆవరించి ఉన్న మహిమాన్వితమైన దేవుని సన్నిధి యేసులో మానవరూపం దాల్చింది. అది ఇశ్రాయేలీయుల ఏకైక నిజ దేవునిలో తండ్రి అయిన దేవుడు, ఆ తండ్రిని మనకు వెల్లడి చేయడానికి మానవుడుగా మారిన కుమారుడైన దేవుడు ఉన్నాడని అతడు వివరించాడు. మనల్ని సంభ్రమానికి గురి చేసే ఈ విషయాలను గూర్చి ఆలోచిస్తుండగా బాప్తిస్మమిచ్చే యోహాను యేసును కలుసుకోవడం, ఇతరుల్ని ఆయనను కలుసుకోడానికి నడిపించి, ఆయన శిష్యులుగా మారడానికి ప్రోత్సహించడం అనే వృత్తాంతాలు చదువుతాం.

ఒక్కొక్కరుగా ప్రజలు యేసును కలుసుకుంటూ ఉండగా ఆయన గురించి వారేమనుకుంటున్నారో చెప్పడం మొదలెట్టారు. ఆ ఒక్క అధ్యాయంలోనే యేసుకు ఏడు పేరుపేరు బిరుదులు ఇవ్వబడ్డాయి. ఈ బిరుదులు ఏడు అనే సంఖ్యపట్ల యోహానుకు ఉన్న మక్కువను తెలుపుతున్నాయి. ఈ బిరుదులన్నీ సంపూర్ణ మానవుడైన ఈ నజరేయుడైన యేసే మెస్సీయ రాజు అని గట్టిగా చెబుతున్నాయి. ఆయన ఇశ్రాయేలు బోధకుడు, ఈ లోక పాపాలకోసం చనిపోయే దేవుని కుమారుడు.


## బైబిలు వివరణాత్మక చర్చ

**యోహాను 1:1-3 చదవండి**
**చర్చించండి:** యోహాను సువార్తలో ప్రారంభ పద్యం యొక్క ప్రాముఖ్యత ఏమిటి, మరియు అది ఆదికాండము 1కి ఎలా సంబంధించినది?


**యోహాను 1:14 చదవండి**
**చర్చించండి:** పాత నిబంధన నుండి భావనలను ఉపయోగించి దేవుని దైవిక సన్నిధికి యేసు యొక్క సంబంధాన్ని యోహాను ఎలా వర్ణించాడు?

**యోహాను 1:18 చదవండి**
**చర్చించండి:** తండ్రి అయిన దేవునికి మరియు కుమారునికి మధ్య ఉన్న సంబంధం ద్వారా దేవుని స్వభావాన్ని గురించి యోహాను ఏమి వాదించాడు?

**యోహాను 1:29, 34, 41, 49 చదవండి**
**చర్చించండి:** యోహాను సువార్త మొదటి అధ్యాయంలో యేసుకు ఇవ్వబడిన ఏడు బిరుదులు ఏమిటి మరియు అవి అతని గుర్తింపు గురించి ఏమి సూచిస్తాయి?


1 పరిచయం
1:1-18
ఆదియందు వాక్యముండెను
వాక్యము దేవుని యొద్ద ఉండెను
వాక్యము దేవుడై యుండెను
మాటలు.
దేవుడై యున్న వాక్యము మానవుడుగా మారాడు
(ఆదికాండం 1)
దేవుని ప్రత్యక్ష గుడారపు మహిమ
(నిర్గమ 33,34)
ఒకే ఒక్క నిజమైన దేవుడు = తండ్రి & కుమారుడు
దేవుని గొర్రెపిల్ల!
1:19-51
దేవుని కుమారుడు!
బోధకుడు!
మనుష్య కుమారుడు
మెస్సీయ!
ఇశ్రాయేలు రాజు!
నజరేయుడైన యేసు!
7 బిరుదులు:
పూర్తి మానవుడైన నజరేయుడైన యేసు
ఇశ్రాయేలుకు మెస్సీయ రాజ
బోధకుడు, ఈ లోక పాపాలకోసం
మరణించబోయే దేవుని కుమారుడు.

# లేఖనాల పరిశోధన



## యోహాను సువార్త యొక్క సారాంశము (1వ భాగము) వీడియోను చూడండి: 3:37-4:58

అది ఒక వ్యక్తి గురించి చెప్పగలిగే అతి గొప్ప మాట. 2 నుండి 12 అధ్యాయాలలోని వృత్తాంతాల సహాయంతో యోహాను ఆ పేరును సమర్థించడానికి ప్రయత్నించాడు. వాటన్నిటిలో మనకి కనిపించే మౌలికమైన నమూనా ఏంటంటే, యేసు ఒక సూచకక్రియ చేస్తాడు, లేక తన గురించి ఏదో ఒక మాట చెప్పుకుంటాడు. ఆ వెంటనే దానికి ఒక అపార్థం లేక వివాదం చెలరేగుతుంది. కాబట్టి ప్రతి కథ అంతంలో ప్రజలు యేసు గురించి తాము ఏమని భావిస్తున్నారు అనే విషయం ఒక ఎంపిక చేసుకోడానికి బలవంతం చేయబడతారు.

దీనిలో మొదటి భాగంలో యేసు నాలుగు యూదా వ్యవస్థలను ఎదుర్కోవడం చూస్తాం. ప్రతి సందర్భంలోనూ ఆ వ్యవస్థ దేనినైతే వేలెత్తి చూపుతున్నదో దాని నిజస్వరూపం తానే అని రుజువు చేసుకున్నాడు. యేసు ఒక వివాహ విందులో ఉండగా, ద్రాక్షారసం అయిపోయింది. యేసు అక్కడి పెద్ద పెద్ద రాతి బానల్లోని సుమారు 120 గేలన్ల నీటిని శ్రేష్టమైన ద్రాక్షరసంగా మార్చాడు. అప్పుడా విందు ప్రధాని పెళ్లి కొడుకుతో అన్నాడు, “నీవు మంచి ద్రాక్షరసం చివరికి దాచుకున్నావు” అన్నాడు. అది నిజమే.

అయితే యోహాను దీనిని యేసు చేసిన మొదటి సూచకక్రియ అన్నాడు. వేరే మాటల్లో, అది యేసును గూర్చిన ఒక విషయానికి సూచనగా ఉంది. యెషయా ప్రవక్త  మెస్సీయ రాజ్యంలో నిర్మలమైన ద్రాక్షరసం సమృద్ధిగా నిండి ఉంటుందని చెప్పినట్టుగా  యేసు చేసిన మొదటి సూచకక్రియ యేసు రాజ్యంలో ఉండే ఉదారత్వానికి గుర్తుగా ఉంది.

## బైబిలు వివరణాత్మక చర్చ


**యోహాను 1:29, 49 చదవండి**
**చర్చించండి:** నజరేతు నుండి వచ్చిన యేసు గురించి ఈ సువార్త ఏమి పేర్కొంది?

**యోహాను 2:11; 5:18; 6:66-69 చదవండి**
**చర్చించండి:** 2-12 అధ్యాయాల్లోని గాథలు ఏ నమూనాను అనుసరిస్తాయి?

**యోహాను 2:1-11 చదవండి**
**చర్చించండి:** వివాహ విందులో యేసు నీటిని ద్రాక్షారసంగా మార్చడంలో ముఖ్యమైనది ఏమిటి?


2-10 అద్భుత సూచకక్రియలు & వైరుధ్యాలు
2a ఒక వివాహం
నువ్వు చివరివరకు మంచి ద్రాక్షరసము ఉంచుకున్నావ!
యేసు చేసిన మొదటి "సూచకక్రియ"
మెస్సీయ రాజ్యంలో శ్రేష్టమైన ద్రాక్షరసం ఉంటుందని యెషయా (25:6) చెప్పాడు.
దేవుని రాజ్యంలో కనిపించే దాతృత్వం వెల్లడి అయ్యింది

# *లేఖనాల పరిశోధన*



## *యోహాను సువార్త యొక్క సారాంశము (1వ భాగము)* వీడియోను చూడండి: 4:58-5:37

ఆ తరవాత ఏ స్థలంలోనైతే ఆకాశం, భూమి కలుసుకుంటాయనీ, దేవుడు తన ప్రజలను కలుస్తాడనీ చెబుతారో ఆ యెరూషలేము మందిరానికి యేసు వెళ్ళాడు. అక్కడ డబ్బులు మార్చేవారిని వెళ్ళగొట్టడం, అక్కడ జరిగే బలుల్ని ఆపడం ద్వారా, యేసు దేవాలయంపై తన అధికారాన్ని రూఢిపరిచాడు. ఆలయాధికారులు ఆయన్ని బెదిరించినప్పుడు ఆయన, "ఈ దేవాలయమును పడగొట్టుడి, మూడు దినములలో దాని లేపుదును" అన్నాడు. రాబోతున్న తన త్యాగపూర్వక మరణమే పరలోకం, భూలోకం నిజంగా కలుసుకునే స్థలం అని యేసు సూచిస్తున్నాడు. వాస్తవానికి ఆ దేవాలయ కట్టడం సూచిస్తున్నది త్వరలో మరణానికి గురి కాబోతున్న తన శరీరమే.


## *బైబిలు వివరణాత్మక చర్చ*

**యోహాను 2:13-22 చదవండి**
**చర్చించండి:** యెరూషలేము దేవాలయంలో యేసు ఏ చర్య తీసుకున్నాడు, మరియు అది అతని అధికారం గురించి ఏ సందేశాన్ని అందించింది?

ఆలయానికి సంబంధించి యేసు తన స్వంత శరీరానికి ఏ ప్రాముఖ్యతనిచ్చాడు?


2b దేవాలయం
యేసు మరణంలో పరలోకం & భూలోకం కలుసుకున్నాయి...
ఈ దేవాలయమును పడగొట్టుడి
నేను దీనిని మూడు దినములలో కట్టుదును!
...దేవాలయం చూపించే వాస్తవం ఆయనే

# *లేఖనాల పరిశోధన*



## *యోహాను సువార్త యొక్క సారాంశము (1వ భాగము)* వీడియోను చూడండి: 5:37-6:21

తరవాత నికోదేము అనే ఇశ్రాయేలు బోధకునితో ఒక రాత్రంతా సంభాషించాడు. యేసు కూడా తనలాగానే ఒక రబ్బీ, లేక ఇశ్రాయేలు బోధకుడు అని అతడు భావించాడు. అయితే యేసు 'ఇశ్రాయేలుకు కావలసింది ఏదో ఒక కొత్త సమాచారంతో వచ్చే మరొక బోధకుడు కాదు' అని అతనితో చెప్పాడు. ఇశ్రాయేలుకు ఒక కొత్త హృదయం, కొత్త జీవం అవసరం. ఆయన మాటల్లో, "ఒకడు కొత్తగా జన్మించితేనే గాని దేవుని రాజ్యమును చూడలేడు."

మానవులు తమ స్వార్థం, పాపం అనే సాలెగూడులో చిక్కుకుని ఉన్నారని ఆయనకు తెలుసు. అదే సమయంలో దేవుడు ఈ లోకాన్ని ప్రేమిస్తున్నాడని కూడా ఆయనకు తెలుసు. ప్రజలకు ఒక కొత్త జన్మను, అంటే జీవితంలో మరొక కొత్త అవకాశం ప్రసాదించడానికే ఆయన వచ్చాడు.

## *బైబిలు వివరణాత్మక చర్చ*

**యోహాను 3:1-21 చదవండి**
**చర్చించండి:** యేసు రాత్రంతా ఎవరితో మాట్లాడాడు?


ఈ సంభాషణలో యేసు ఏ ముఖ్యమైన భావనను పరిచయం చేశాడు?

కొత్త సమాచారంతో మరొక బోధకుడిని మించినది, ఇశ్రాయేలుకు ఏమి అవసరమని యేసు నమ్ముతున్నాడు?

తిరిగి జన్మించడం అంటే ఏమిటి?


3 ఒక రబ్బీ
రబ్బీ, నీవు దేవునిచేత పంపబడినవాడవు.(3:2)
తిరిగి జన్మించకుండా ఎవరూ దేవుని రాజ్యంలో ప్రవేశించలేరు [3:3]
ఇశ్రాయేలుకు ఒక బోధకునికంటే ఎక్కువగా వారికి ఒక నూతన హృదయం కావాలి.

# *లేఖనాల పరిశోధన*



## *యోహాను సువార్త యొక్క సారాంశము (1వ భాగము)* వీడియోను చూడండి: 6:21-6:54

ఇక్కడినుండి యేసు ఉత్తర దిశకు ప్రయాణమయ్యాడు. దారిలో ఒక బావిదగ్గర ఒక సమరయ స్త్రీని (అంటే ఒక యూదేతర స్త్రీ) ఆయన ఎదుర్కొన్నాడు.

వారు నీటిని గురించి మాట్లాడడం ప్రారంభించారు. యేసు ఆ నీటిని తన గురించిన ఒక రూపకాలంకారంగా మార్చుకున్నాడు. నిత్యజీవానికి ఆధారమైన జీవజలాన్ని అందించడానికి తాను వచ్చానని యేసు చెప్పాడు. యోహాను సువార్తలో దేవుని శాశ్వతమైన ప్రేమతో నిండిన ఒక కొత్త జీవిత లక్షణాన్ని ఈ మాట సూచిస్తుంది. అది ఇప్పుడు ప్రారంభమై, భవిష్యత్తులోకి కొనసాగ గలిగిన ఒక జీవం.

## *బైబిలు వివరణాత్మక చర్చ*


**యోహాను 4:7-15 చదవండి**
**చర్చించండి:** పవిత్రమైన బావి వద్ద యేసు ఎవరితో మాట్లాడాడు?

సమరయ స్త్రీకి తన గురించిన సందేశాన్ని తెలియజేయడానికి యేసు “జీవజలం” అనే రూపకాన్ని ఎలా ఉపయోగించాడు?

సమరయ స్త్రీతో యేసు సంభాషణ సందర్భంలో “జీవజలం” అనే పదం దేనికి ప్రతీక?


4 ఒక పవిత్రమైన బావి
సమరయ స్త్రీ (యూదేతరురాలు)
నీ దగ్గర బకెట్ లేదు.
నిత్య జీవంతో పెల్లుబుకే ఊటలాంటి జీవజలం నా దగ్గర ఉంది.
(4:14)
దేవుని నిత్యమైన ప్రేమతో నిండిన ఒక నూతన లక్షణం కలిగిన జీవం

# లేఖనాల పరిశోధన




## యోహాను సువార్త యొక్క సారాంశము (1వ భాగము) వీడియోను చూడండి: 6:54-7:33

తరవాత యోహాను యూదుల నాలుగు పండగ రోజుల్లో సంభవించిన మరికొన్ని సంఘటనల గురించి రాశాడు. ఇక్కడ కూడా యేసు ఆ పండగలకు సంబంధించిన విధి విధానాలను తన ప్రతిరూపాలుగా ప్రకటించాడు. కాబట్టి ఒక విశ్రాంతి దినాన యేసు ఒక పక్షవాత రోగిని స్వస్థపరిచాడు. అది విశ్రాంతి దినాన పని చేయడం గురించి యూదా మత పెద్దలతో వివాదానికి దారితీసింది. తన తండ్రి కూడా విశ్రాంతి దినాన పని చేస్తున్నాడని అందుకే తాను కూడా చేశానని యేసు చెప్పాడు. ఆయన దేవుణ్ణి తన తండ్రి అని పిలుస్తున్నాడని, అంటే తనను తాను దేవునితో సమానం చేసుకుంటున్నాడన్న సంగతి వారు గ్రహించారు. కాబట్టి వారు ఆయన్ని చంపడానికి నిర్ణయించుకున్నారు.


## బైబిలు వివరణాత్మక చర్చ

**యోహాను 5:1-18 చదవండి**
**చర్చించండి:** సబ్బాత్ రోజున పని చేయడం గురించి యేసు మరియు యూదు నాయకుల మధ్య వివాదాన్ని ఏ సంఘటన రేకెత్తిస్తుంది?

సబ్బాత్ రోజున పని చేయడం గురించి యూదు నాయకుల ఆరోపణలకు యేసు ఎలా స్పందించాడు, మరియు అతని ప్రతిస్పందన దేవునితో అతని సంబంధం గురించి ఏమి వెల్లడించింది?


నాలుగు యూదా పండుగలు
5 సబ్బాతు
ఆ వ్యక్తి ఈ రోజు "పని" చేయకూడదు!
నా తండ్రి ఈ రోజు "పనిచేస్తున్నాడు"... కాబట్టి నేను కూడా పనిచేయాలి. (5:17)
ఆయన దేవుణ్ణి తన తండ్రి అని పిలుస్తున్నాడు...
...అంటే తనను తాను దేవునితో సమానంగా చేసుకుంటున్నాడు!
...ఆయన చావదగిన -వాడు!

# లేఖనాల పరిశోధన




## యోహాను సువార్త యొక్క సారాంశము (1వ భాగము) వీడియోను చూడండి: 7:33-8:04

తరువాతి కథ పస్కా పండుగ సమయంలో జరిగింది. (పస్కా పశువు, రొట్టె, ద్రాక్షరసాలతో కూడిన ఒక సూచన ప్రాయమైన భోజనం చేసి వారు నిర్గమకాండంలోని పస్కా కథను జ్ఞాపకం చేసుకుంటారు) ఆశ్చర్యకరమైన రీతిలో యేసు వేలాదిమందికి ఆహారం పెట్టాడు. ప్రజలు మరింత ఆహారం కోసం ఆయన్ని అడిగారు. అప్పుడు యేసు తానే నిజమైన ఆహారాన్ని అనీ, వారు తనను భుజిస్తే వారు నిత్యజీవాన్ని కనుగొంటారని ప్రకటించాడు. ఈ మాట చాలామందికి అభ్యంతరం కలిగించి, ఆయన్ని వెంబడించడం మానేశారు.


## బైబిలు వివరణాత్మక చర్చ

**యోహాను 6:10-11 చదవండి**
**చర్చించండి:** పస్కా పండుగ సమయంలో యేసు ఏ అద్భుతం చేశాడు?

**యోహాను 6:35, 66 చదవండి**
**చర్చించండి:** జనసమూహానికి ఆహారం అందించిన తర్వాత యేసు తన గురించి ఏమి చెప్పుకున్నాడు, మరియు ఈ వాదంపై ప్రజలు ఎలా స్పందిస్తారు?


6 పస్కా పండుగ
జీవాహారము... నేనే
దీనిని భుజించువాడు
ఎన్నటికీ చనిపోడు.
6:35,51
ఈ రోజు నుండి
మాకు ఆ ఆహారం
దయచేయి!
ఆయన శరీరాన్ని
తినడమా!?
హాస్యాస్పదం!

# లేఖనాల పరిశోధన




## యోహాను సువార్త యొక్క సారాంశము (1వ భాగము) వీడియోను చూడండి: 8:04-8:52

దీని తరవాత పర్ణశాలల పండగ సమయంలో జరిగిన మరికొన్ని వృత్తాంతాల వరుస కనిపిస్తుంది. ఆ పండగ ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణాలు, ఆ సమయంలో దేవుడు వారిని మేఘస్తంభం, అగ్ని స్తంభాల సహాయంతో నడిపించి, వారికి ఎడారిలో నీటిని అందించిన సంగతులు జ్ఞాపకం చేస్తుంది) యేసు దేవాలయ ఆవరణంలో నిలబడి, “ఎవడైనను దప్పి గొనినయెడల వాడు నా దగ్గరికి వచ్చి దప్పి తీర్చుకొనవలెను” అని గట్టిగా అరిచి చెప్పాడు. ఆ తరవాత ఆయన “నేను ఈ లోకమునకు వెలుగును” అన్నాడు. ఆయన తాను ప్రజ్వరిల్లే దేవుని సన్నిధినని, తన ప్రజలకు దేవుడిచ్చే జీవప్రదమైన బహుమానాన్ని అనీ ప్రకటించుకున్నాడు. కొంత మంది ఆయనను నమ్మి వెంబడించారు గానీ ఇతరులు అభ్యంతరపడ్డారు. ఇలాంటి గొప్ప అతిశయాస్పదమైన మాటలను బట్టి మరికొందరు ఆయన్ని చంపాలని చూశారు.


## బైబిలు వివరణాత్మక చర్చ

**యోహాను 7:2 చదవండి**
**చర్చించండి:** ఏ యూదుల పండుగ సందర్భంగా యోహాను సువార్తలో యేసు తన గురించి ముఖ్యమైన వాదనలు చేసాడు?

**యోహాను 7:37-44; 8:12 చదవండి**
**చర్చించండి:** పర్ణశాలల విందు సందర్భంగా యేసు తన గురించి చేసే రెండు నిర్దిష్ట వాదనలు ఏమిటి, మరియు ఈ వాదనలకు ప్రజలు ఎలా స్పందించారు?


7-10a గుడారాల పండుగ
బండ నుండి నీరు
అరణ్యంలోని ప్రయాణాలను మళ్ళీ చెప్పాడు
మేఘస్థంభం & అగ్ని స్థంభం
ఎవడైనను దాహము గొనిన యెడల నా వద్దకు వచ్చి దాహము తీర్చుకొనవలెను
7:37
నేనే ఈ లోకమునకు వెలుగును.
8:12
జీవాన్నిచ్చే దేవుని బహుమానం
ప్రకాశమానమైన దేవుని సన్నిధి

# *లేఖనాల పరిశోధన*



## *యోహాను సువార్త యొక్క సారాంశము (1వ భాగము)* వీడియోను చూడండి: 8:52-9:29


ఇక చివరి పండగ కథ జరిగింది హనుక్కా అనే పండగ రోజుల్లో (అంటే అర్థం పునరంకితం అని) ఇది యూదా మక్కాబి అనే వ్యక్తి దేవాలయం లోని విగ్రహాలన్నిటినీ తొలగించి దానిని మళ్ళీ పవిత్రం చేసిన సంఘటనకు చెందింది.

యేసు దేవాలయ ప్రాంగణానికి వెళ్ళి దేవుడు పరిశుద్ధుడుగా ఉండడానికి ప్రత్యేకించిన వాణ్ని తానేననీ, దేవుని సన్నిధి నివసించే నిజమైన దేవాలయం తానేననీ ప్రకటించాడు. “నేను, నా తండ్రి ఒక్కటే” అని కూడా చెప్పాడు. ఈ మాటలు యెరూషలేము నాయకులకు ఆగ్రహం తెప్పించి వారంతా ఏకమై ఆయన్ని చంపడానికి కుట్ర చేశారు. కాబట్టి ఆయన ఆ పట్టణం విడిచి వెళ్ళిపోయాడు.


## *బైబిలు వివరణాత్మక చర్చ*

**యోహాను 10:22 చదవండి**
**చర్చించండి:** ఏ యూదుల విందు సమయంలో యేసు దేవునిచే వేరు చేయబడిన పరిశుద్ధుడు మరియు దేవుని సన్నిధి నివసించే నిజమైన దేవాలయం అని చెప్పుకున్నాడు?

**యోహాను 10:30-31, 36 చదవండి**
**చర్చించండి:** యెరూషలేము నాయకులకు కోపం తెప్పించి, తన మరణానికి ప్రణాళిక వేయమి వారిని ప్రేరేపించే హనుక్కా సమయంలో యేసు ఏ ముఖ్యమైన ప్రకటన చేశాడు?


10b హనుక్కా
"మందిర పున ప్రతిష్ఠ"
దేవుడు నన్ను పరిశుద్ధునిగా ప్రత్యేకపరిచాడు. 10:36
నేనును తండ్రియు ఏకమైయున్నాము. 10:30
అతడు మరణించాలి

# *లేఖనాల పరిశోధన*



## *యోహాను సువార్త యొక్క సారాంశము (1వ భాగము)* వీడియోను చూడండి: 9:29-10:34

ఈ కలహాలన్నీ చివరికి ఒక అంతిమ సూచకక్రియకు దారితీశాయి. ఆయన ప్రియ స్నేహితుడైన లాజరుకు జబ్బు చేసింది. అతని కుటుంబం యెరూషలేముకు దగ్గరలో నివసిస్తున్నారు. ఆ ఊరికి వెళ్ళడం యేసు ప్రాణానికి హానికరం. యేసు అక్కడికి వెళ్ళకుండా తన ప్రాణాన్ని కాపాడుకోవచ్చు కానీ ఆయన లాజరును ప్రేమించాడు.

లాజరు చనిపోయాడని ఆయనకు తెలియగానే, ఆయన వెళ్ళి అతణ్ణి తిరిగి బ్రతికిస్తాడు. లాజరును అతని సమాధినుండి బయటికి రమ్మని పిలిచాడు. అది తన ప్రాణానికి ప్రమాదం అని తెలిసినా కూడా. సహజంగానే, ఈ అద్భుతమైన వార్త వేగంగా పాకిపోయింది. యేసు ఊహించినట్టుగానే యెరూషలేము నాయకులు అది విన్నారు, ఆ వెంటనే ఆయన్ని చంపడానికి కుట్ర చేశారు.

కాబట్టి ఆయన యెరూషలేము నాయకులచేత తిరస్కరించబడిన ఇశ్రాయేలు రాజులాగా ఆ నగరంలో ప్రవేశించాడు. యోహాను సువార్త మొదటి సగభాగం యేసు తన స్నేహితుని కోసం తన ప్రాణాన్ని అర్పించడానికి సిద్ధపడడం అనే కథతో ముగింపుకు వచ్చింది. అలాగే ఇది మనం తరువాతి భాగంలో వివరంగా చర్చించబోయే సిలువ అనే సంఘటనకు నడిపించింది. అయితే ఇప్పటికి యోహాను సువార్త మొదటి భాగం ఇంతవరకు మాత్రమే.

## *బైబిలు వివరణాత్మక చర్చ*


**యోహాను 11:5-7, 14-15 చదవండి**
**చర్చించండి:** లాజరు తన ప్రాణానికి ప్రమాదం కలిగిస్తున్నప్పటికీ అతని దగ్గరకు వెళ్ళడానికి యేసును ఏది పురికొల్పుతుంది?

**యోహాను 11:45-53 చదవండి**
**చర్చించండి:** యేసు లాజరును మృతులలోనుండి లేపినప్పుడు యెరూషలేము నాయకులు ఎలా ప్రతిస్పందించారు?


లాజరు రోగిగా ఉన్నాడు!
యెరూషలేముకు వెళ్ళడం అంటే మరణం తప్పదు... ...కాని లాజరంటే నాకిష్టం.
లాజరూ ! బయటికి రా!


ఇశ్రాయేలు రాజు !
హోసన్నా!
యేసు తన స్నేహితుని కోసం ప్రాణం పెట్టాడు.

# లేఖనాల పరిశోధన



## యోహాను సువార్త యొక్క సారాంశము (2వ భాగము) వీడియోను చూడండి: 0:00-2:05

మొదటి వీడియోలో యేసే మెస్సీయ అనీ, దేవుని కుమారుడనీ, శరీరం దాల్చిన దేవుని వాక్కు అనీ దేవుడు నిజంగా ఏమై ఉన్నాడో దానిని వెల్లడి చేయడానికి వచ్చిన ఆయన మహిమా సన్నిధి అనీ మనకు ప్రకటించడానికి యోహాను ఈ గ్రంథం రాశాడని మనం చూసాం. యోహాను తన గ్రంథంలోని మొదటి సగభాగంలో ఈ అంశాలను రుజువు చేయడానికి ప్రయత్నించాడని గమనించాం. యేసు అనేక అద్భుతాలు, సూచకక్రియలు చేయడం ద్వారా ఇశ్రాయేలు చరిత్ర అంతా దేనివైపు చూపిస్తున్నదో దాని నెరవేర్పు తానే అని రుజువు చేసుకున్నాడు.

అది చాలా గందరగోళానికి దారితీసింది. ఏది ఏమైనా యేసు చెప్పిన ఆ మాటలన్నిటిని విషయంలో యూదా నాయకులు ఆయన్ని ఎదిరించారు. అది చివరికి యేసు తన స్నేహితుడైన లాజరును సమాధిలోనుండి తిరిగి జీవింపజేయడానికి యెరూషలేముకు వెళ్ళడం ద్వారా తనకు ప్రాణాపాయం కొనితెచ్చుకున్నాడు. యూదులు యేసును చంపడానికి పన్నాగాలు పన్నుతూ ఉండగా మన ఈ గ్రంథం రెండో సగంలోకి ప్రవేశిస్తాం.

దీనిలోని మొదటి భాగం అంతా పూర్తిగా యేసు చివరి రాత్రి తన మరణం గురించి తన శిష్యులను సిద్ధపరుస్తూ మాట్లాడిన మాటలపై తన దృష్టిని కేంద్రీకరించింది. అందరినీ విస్మయానికి గురి చేసేలా యేసు ఒక పని చేశాడు. వారిముందు మోకరిల్లి వారి పాదాలను తుడవడం ద్వారా ఆయన ఒక సాధారణ బానిస పాత్రను ధరించాడు. వారి సంస్కృతిలో ఒక రబ్బీ ఎన్నటికీ తన శిష్యులకు ఆ పని చేయడు. అది తన జీవితమంతటి ఉద్దేశానికి ఒక సూచనగా ఉంది అని యేసు చెప్పాడు. అదేమంటే, దేవుడు తనను తాను ఇచ్చివేసుకునేటంత ప్రేమ గలవాడని వెల్లడి చేయడం.

తాను కూడా ఒక సేవకుడుగా అప్పగించుకున్న వాడిననీ, ఈ లోక పాపాల కోసం తన ప్రాణాన్ని ఇచ్చివేసుకోడానికి సిద్ధం అనేదానికి కూడా అది ఒక సూచనగా ఉంది. ఆ కార్యం ద్వారా ఆయన తన శిష్యులు కూడా తనను అనుకరించి తానేవిధంగా వారిని ప్రేమించాడో  అదే విధంగా వారు కూడా ఒకరినొకరు ప్రేమించుకోవాలని ఒక గొప్ప ఆజ్ఞను వారికిచ్చాడు. ఔదార్యంతో కూడిన ప్రేమకార్యాలు యేసును అనుసరించేవారి ప్రమాణ చిహ్నాలుగా ఉండాలి. అదే ఈ లోకానికి యేసు ఎవరో, దేవుడెవరో ఈ లోకానికి కనపరుస్తుంది.

## బైబిలు వివరణాత్మక చర్చ

**యోహాను 1:14; 20:31 చదవండి**
**చర్చించండి:** యోహాను తన సువార్తలో యేసు గురించి చేసిన ప్రధాన వాదన ఏమిటి?

**యోహాను 11:43-53 చదవండి**
**చర్చించండి:** యోహాను సువార్త మొదటి సగము యొక్క పరిసమాప్తిని ఏ సంఘటన గుర్తించింది?

**యోహాను 13:4-5, 12-15 చదవండి**
**చర్చించండి:** చివరి ప్రభురాత్రి భోజనంలో యేసు తన శిష్యుల కోసం ఏ ముఖ్యమైన పనిని చేస్తాడు, మరియు అది దేనిని సూచిస్తుంది?

**యోహాను 13:34-35 చదవండి**
**చర్చించండి:** యేసు ప్రకారం, అతని అనుచరుల లక్షణం ఏమిటి, మరియు అది ఎందుకు ముఖ్యమైనది?

Scan to watch

యోహాను_13-21


# యేసు చివరి మాటలు

## 13

## యేసు తన శిష్యుల పాదాలు కడిగాడు & ఒక గొప్ప ఆజ్ఞను వారికి ఇచ్చాడు



# లేఖనాల పరిశోధన



## యోహాను సువార్త యొక్క సారాంశము (2వ భాగము) వీడియోను చూడండి: 2:05-3:10

తర్వాత ఒక దీర్ఘమైన ప్రసంగం చేసి ప్రార్థనతో ముగించాడు. దానిలో కొన్ని అంశాలు పదే పదే తిరిగి చెప్పడం గమనిస్తాం. తాను వెళ్లిపోతున్నానని యేసు మళ్ళీ మళ్ళీ చెప్పినందుకు శిష్యులు దుఖపడ్డారు గానీ తాను వెళ్ళిపోవడమే వారికి మంచిది అని ఆయన చెప్పాడు. ఎందుకంటే ఆయన వెళ్ళిపోతే ఆదరణకర్త అని పిలిచే పరిశుద్ధాత్మను పంపిస్తాడు. మానవుడుగా యేసు ఒక సమయంలో, ఒక స్థలంలోనే ఉండగలడు. అయితే పరిశుద్ధాత్మ వ్యక్తిగతమైన యేసు సన్నిధిగా అన్ని సమయాల్లో, అన్ని స్థలాల్లో ఉండగలడు.

ఆత్మ అనేక కార్యాలు చేస్తాడని యేసు చెప్పాడు. కాబట్టి ఏకదేవుని ప్రత్యేకమైన దైవత్వంలో తండ్రి, కుమారుల ప్రేమపూర్వక, ఐక్యతా సంబంధం ఇమిడి ఉన్నదని యోహాను వెల్లడించాడు. తన ప్రజల మధ్యకు వచ్చి నివసించే ఆ ప్రేమపూర్వక, వ్యక్తిగత సన్నిధి పరిశుద్ధాత్మే అని యేసు చెప్పాడు. ఆయన వారిని తండ్రి, కుమారుల మధ్య ఉన్న ప్రేమలోకి ఆకర్షిస్తాడు. ఒక ద్రాక్షావల్లికి దాని కొమ్మలు ఏవిధంగా అంటుకట్టుకుని దానిలో నిలిచి ఉంటాయో ఆ విధంగా తన శిష్యులు కూడా తనకు అంటుకట్టుకుని తనలో నిలిచి ఉండాలని యేసు బోధించాడు.


## బైబిలు వివరణాత్మక చర్చ

**యోహాను 16:7 చదవండి**
**చర్చించండి:** తాను వెళ్లి ఆత్మను పంపడమే మంచిదని యేసు ఎందుకు చెప్పాడు, న్యాయవాది అని కూడా అంటారు?

**యోహాను 15:4-5 చదవండి**
**చర్చించండి:** తీగ మరియు కొమ్మల రూపకాన్ని ఉపయోగించి యేసు తన శిష్యులకు మరియు దేవుని యొక్క దైవిక ప్రేమకు మధ్య ఉన్న సంబంధాన్ని ఎలా వర్ణించాడు?


14-17 యేసు ప్రసంగం, ప్రార్థన
1.) "పరిశుద్ధాత్మని" పంపించడం కోసం యేసు వెళ్ళిపోతున్నాడు
("ఉత్తరవాది")
ఒక స్థలంలో ఒకసారి
అన్ని స్థలాల్లో అన్ని సార్లు
2.) ఒకే ఒక్క దేవునిలో ప్రేమపూర్వక సంబంధం
తండ్రి
పరిశుద్ధాత్మ
కుమారుడు
3.) దేవుని ప్రేమలో "నిలిచి" ఉండేవారే యేసుని శిష్యులు
( తీగ )

# లేఖనాల పరిశోధన



## యోహాను సువార్త యొక్క సారాంశము (2వ భాగము) వీడియోను చూడండి: 3:10-4:17


దేవుని వ్యక్తిగతమైన ప్రేమ ఒక మనిషి జీవితాన్ని ఏవిధంగా ఆవరించి, అతనికి స్వస్థతను అనుగ్రహించి అతణ్ణి రూపాంతరం చెందిస్తుందో, ఇంకా ఎన్ని పనులు చేస్తుందో ఆయన ఇక్కడ వర్ణించాడు. ఈ లోకంలో యేసు చేసిన పనిని కొనసాగించడానికి కూడా పరిశుద్ధాత్మ యేసు శిష్యుల్ని బలోపేతం చేస్తాడు. మొదటగా క్రియాత్మకమైన సేవా కార్యాలు చేస్తూ ఇతరులను ప్రేమించడం ద్వారా ఆయన వారికిచ్చిన గొప్ప ఆజ్ఞను నెరవేర్చాలి.

అంతేకాదు, సత్యం గూర్చి సాక్ష్యం ఇవ్వాలి, మానవులుగా మనం ఇతరుల పట్ల స్వార్థంతో ప్రవర్తిస్తూ ఏవిధంగా పాపం చేస్తున్నామో వెల్లడిస్తూ, దేవుడు లోకాన్ని ప్రేమిచాడు కాబట్టి ఆయన యేసులో, యేసు ద్వారా ఈ లోకాన్ని రక్షిస్తాడని ప్రకటించాలి. మనం తిరిగి మానవత్వంతో మెలగడానికి ఆయన ఒక కొత్త మార్గం తెరిచాడు. చివరిగా, వారు వ్యతిరేకతను ఎదుర్కొంటారని ఆయన హెచ్చరించాడు. యూదు నాయకులు ఆయనను ఏవిధంగా తిరస్కరించారో, అలాగే ఆయన శిష్యులు కూడా తిరస్కారానికీ హింసలకూ గురౌతారు. అయితే తాను అప్పటికే ఈ లోకాన్ని జయించాననీ, లేక విజయం సాధించాననీ కాబట్టి వారు భయపడనక్కర లేదనీ ఆయన చెప్పాడు. ఇక్కడ “విజయం” అంటే ఏమిటి? అది ఆయన వివరించలేదు.


## బైబిలు వివరణాత్మక చర్చ

**యోహాను 15:12, 26-27 చదవండి**
**చర్చించండి:** లోకంలో యేసు అనుచరులకు ఆత్మ శక్తినిచ్చే ఉద్దేశం యొక్క రెండు ప్రధాన అంశాలు ఏమిటి?

**యోహాను 15:18-20; 16:33 చదవండి**
**చర్చించండి:** తన అనుచరులకు ఏమి జరుగుతుందని యేసు ఊహించాడు, మరియు ఈ అంచనాకు సంబంధించి ఆయన వారికి ఏ హామీని ఇచ్చాడు?


4.) ఆయన పనిని కొనసాగించేలా పరిశుద్ధాత్మ యేసు శిష్యులను బలోపేతం చేస్తాడు
• ప్రేమ, సేవలతో కూడిన కార్యాలు
•సత్యానికి సాక్షులుగా నిలవండి
అయితే భయపడకుడి, నేను లోకమును జయించి యున్నాను.
16:33
?
?
5.) యేసు విరోధుల గురించి
"వారు నన్ను ద్వేషించినట్లే
మిమ్మల్ని కూడా ద్వేషిస్తారు."
(15:18)

# లేఖనాల పరిశోధన



## యోహాను సువార్త యొక్క సారాంశము (2వ భాగము) వీడియోను చూడండి: 4:17-5:59

ఇది మనల్ని ఈ గ్రంథం చివరి భాగంలోకి నడిపిస్తుంది. ఇక్కడ యేసు విధానంలో విజయం అంటే ఏమిటో యోహాను మనకు చూపించాడు. ఆయన్నీ ఆయన శిష్యుల్నీ బంధించడానికి యూదు అధికారులు సైనికుల్ని పంపించారు. ఆ సైనికులు "యేసు ఎవరు" అని అడిగినప్పుడు, ఆయన "నేనే ఆయన్ని" అని చెప్పాడు. దానితో వారు వెనక్కి తగ్గి నేలమీద పడ్డారు. యోహాను ఇక్కడ చెప్పిన మాటలు అద్భుతంగా ఉన్నాయి. ఇప్పటివరకూ ఏడు సందర్భాల్లో యేసు వాడిన "నేనే" అనే మాటలను ఇది పరిసమాప్తి చేసింది.

యేసు గురించి యోహాను చెప్పదలచిన అత్యంత ప్రాముఖ్యమైన అంశాన్ని ఈ మాట ఎత్తి చూపుతుంది. "నేనే" అనే మాట లేక దానికి వాడిన గ్రీకు పదం "ఎగో ఎయిమి" హీబ్రూ భాషలో నిర్గమ కాండం 3 వ అధ్యాయంలో దేవుడు మోషేకు తన వ్యక్తిగత నామాన్ని వెల్లడి చేసుకున్నప్పుడు వాడిన "ఉన్నవాడను" అనే మాటకు అనువాదం. యెషయా గ్రంథంలో ఆ పదం చాలా సార్లు వాడబడింది. యోహాను తన గ్రంథ రచనలో యేసు తనగురించి తాను చెప్పుకుంటూ "నేను" , లేక "నేనే" అని పలికిన ఏడు సందర్భాలను బహు వ్యూహాత్మకంగా చొప్పించాడు. "జీవాహారాన్ని నేనే" "నేను ఈ లోకానికి వెలుగును", "గొర్రెల ప్రవేశ ద్వారాన్ని," "మంచి కాపరిని," "పునరుత్థానాన్ని," "మార్గం, సత్యం, జీవం నేనే," "నిజమైన ద్రాక్షవల్లిని."

యోహాను మరొక ఏడు కీలకమైన వృత్తాంతాలను కూడా గ్రంథస్తం చేశాడు. వాటిలో కూడా యేసు తన దైవిక నామాన్ని వెల్లడించే విధంగా "నేను" అనే పదాన్ని పలికాడు. కాబట్టి ఈ సందర్భంలో, అంటే యేసు బంధించబడిన సమయంలో పలికిన ఈ మాట పైన చెప్పిన వాటన్నిటికీ పరాకాష్ట అని చెప్పవచ్చు. ఎందుకంటే యేసు సరిగ్గా ప్రాణాన్ని అర్పించడానికి సిద్ధపడుతున్న సమయంలో తన నిజమైన దైవనామాన్నీ, శక్తినీ, తన గెలుపునూ బహిర్గతం చేస్తున్నాడు.

## బైబిలు వివరణాత్మక చర్చ

**యోహాను 18:4-6 చదవండి**
**చర్చించండి:** సైనికులు తనను పట్టుకోవడానికి వచ్చినప్పుడు యేసు "నేనే" అని ప్రకటించడం యొక్క ప్రాముఖ్యత ఏమిటి?

**యోహాను 6:35; 8:12; 10:9, 11; 11:25; 14:6; 15:1 చదవండి**
**చర్చించండి:** యేసు గురించి తన ప్రధాన వాదనలను ఎత్తి చూపించడానికి యోహాను తన సువార్త అంతటా "నేను ఉన్నాను" అనే పదబంధాన్ని ఎలా ఉపయోగించాడు?




# 18-20 యేసు మరణం & పునరుత్థానం

## 7 "నేనే"...


| | |
|---|---|
| జీవాహారము | 6:35 |
| లోకానికి వెలుగు | 8:12 |
| గొర్రెలకు ద్వారం | 10:7 |
| మంచి కాపరి | 10:11 |
| పునరుత్థానం | 11:25 |
| మార్గము సత్యము జీవము | 14:6 |
| నిజమైన ద్రాక్షవల్లి | 15:1 |

ఏగో ఎయిమి దేవుని నిబంధనా నామాలు (నిర్గమ 3:14, యెషయా 43:10, 46:09)

## 7 "నేనే".

4:26
6:20
8:24
8:28
8:58
13:19
18:5

# లేఖనాల పరిశోధన




## యోహాను సువార్త యొక్క సారాంశము (2వ భాగము) వీడియోను చూడండి: 5:59-6:59

తరవాత తాను దేవుని కుమారుడననీ, ఇశ్రాయేలు రాజుననీ చెప్పుకున్న దానిని బట్టి యేసును విచారించారు. మొదట ప్రధాన యాజకుల ముందు, తరవాత రోమా గవర్నర్ అయిన పిలాతు ముందూ ఆయన్ని విచారించారు. ఇశ్రాయేలు రాజు అని చెప్పుకోవడాన్ని చాలా తీవ్రమైన ఆరోపణగా గవర్నరు పరిగణించాల్సి ఉంది. యేసు పిలాతుతో, "నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు" అని చెప్పాడు. దాని అర్థం, తాను రాజునేననీ, తన రాజ్యం ఈ లోకం కోసమే కాని, అది పూర్తిగా విభిన్నమైన విలువలతో కూడిన వ్యవస్థ అనీ, దాని బలం, దాని గొప్పతనం వీటికి సంబంధించినంత వరకు ఏదీ ఈ లోకంనుండి గ్రహించింది కాదని. అవి యేసు వెల్లడి చేసిన దేవుని స్వభావం చేత, సిలువలో పరాకాష్టకు చేరిన ఆయన తలకిందుల రాజ్యం ద్వారా నిర్వచించబడతాయి. అది ఈ లోకంచేత తాను ఓడించబడడానికి అనుమతించడం ద్వారా పాపాన్ని జయించిన ఈ లోకపు నిజమైన రాజు ఉండే రాజ్యం.  తనను తాను స్వయంగా ఇచ్చివేసుకునే ప్రేమకార్యం ద్వారా యేసు ఈ లోకంపై విజయం సాధించాడు.


## బైబిలు వివరణాత్మక చర్చ

**యోహాను 18:36 చదవండి**
**చర్చించండి:** యేసు పిలాతుతో "నా రాజ్యం ఈ లోకసంబంధమైనది కాదు" అని చెప్పెను కాని దాని అర్థం ఏమిటి?

**యోహాను 19:30; 12:31-32; 13:1 చదవండి**
**చర్చించండి:** యేసు విజయాన్ని ఎలా ప్రదర్శిస్తాడు, మరియు అతని రాజ్యం యొక్క స్వభావం ఏమిటి?


18b-19 యేసు సిలువ కార్యం
నువ్వు యూదులకు రాజువా?
నా రాజ్యము ఈ లోకానికి చెందినది కాదు.
18:36
ఆయన రాజ్యం ఈ లోకం కోసమే, కానీ దాని విలువలు మాత్రం వేరొక లోకం నుండి వచ్చాయి.
తలకిందుల రాజ్యం
పాపానికి తనను అప్పగించుకోవడం ద్వారా యేసు పాపాన్ని జయించాడు
నిస్వార్థమైన ప్రేమ కార్యం ద్వారా విజయం సాధించాడు

# లేఖనాల పరిశోధన



## యోహాను సువార్త యొక్క సారాంశము (2వ భాగము) వీడియోను చూడండి: 6:59-8:24

ఆ తరవాత యేసు శరీరాన్ని ఒక సమాధిలో ఉంచి దానిని మూసివేశారు. వారంలో మొదటి రోజున మగ్దలేనే మరియ, ఆ తరవాత ఇతర శిష్యులు వెళ్ళి ఆ విచిత్రంగా ఆ సమాధి తెరచి ఉండడం, అది ఖాళీగా ఉండడం చూశారు. అకస్మాత్తుగా యేసు మరియకు కనిపించాడు. ఆయన మృతుల్లో నుండి లేచాడు.


పునరుత్థానం కూడా యోహాను సువార్తలో అనుసరించిన మరొక ఏడు అంశాల శ్రేణిలో చేరుతుంది. వాటిలో మొదటిది కానా వివాహంలో యేసు నీటిని ద్రాక్షరసంగా మార్చిన సంఘటన. అది యేసు చేసిన మొదటి సూచకక్రియ అని యోహాను చెప్పాడు. ఆ తరవాత రెండవ సూచకక్రియ అని 4వ అధ్యాయంలో జబ్బుగా ఉన్న ఒక అధికారి కుమారుణ్ణి స్వస్థపరచడం. దీని తరవాత యోహాను వాటిని లెక్కించే పని మనకి అప్పగించాడు. మీరు గనక వాటిని లెక్కబెడితే సమాధినుండి లాజరును సజీవంగా లేపడం ఆరో సూచకక్రియ అని గ్రహిస్తారు. దానికోసం ఆయన తన ప్రాణాన్ని ఫణంగా పెట్టాల్సి వచ్చింది.


ఆ విధంగా ఆ సూచకక్రియలన్నీ ఆ కథ ముగింపులో ఈ ఏడవ, అతి గొప్ప సూచకక్రియ అయిన యేసు పునరుత్థానం వైపు చూపిస్తున్నాయి. అది యేసును దేవుని కుమారుడుగా, జీవాధిపతిగా, తన ప్రేమతో మరణాన్ని సహితం జయించినవాడుగా రుజువు చేసింది. ఖాళీ సమాధి తరవాత యేసు తన ష్యులందరికీ కనిపించాడు. తాను వాగ్దానం చేసినట్టుగా ఆయన తన ఆత్మ ద్వారా వారిని బలోపేతం చేసి తండ్రి తనకు అప్పగించిన పనిని వారు కొనసాగించడానికి వారిని నియమించాడు.

## బైబిలు వివరణాత్మక చర్చ


**యోహాను 20:21-22 చదవండి**
**చర్చించండి:** యేసు తన పునరుత్థానం తర్వాత తన శిష్యులకు ఆత్మను పంపడం యొక్క ఉద్దేశ్యం ఏమిటి?

**యోహాను 20:27-28; 11:25 చదవండి**
**చర్చించండి:** దేవుని కుమారుడనని మరియు సమస్త జీవితానికి కర్త అని అతని వాదనను యేసు పునరుత్థానం ఎలా సమర్థిస్తుంది?


20
పునరుత్థానం
మరియ
ఎవని ప్రేమ
మరణాన్ని
జయించిందో
ఆ దేవుని
కుమారుడు
యేసే అని
రుజువైంది.


ఆత్మను
పొందండి
తండ్రి నన్ను పంపినట్లు నేను
మిమ్మును పంపుచున్నాను.
20:21-22

# లేఖనాల పరిశోధన



## యోహాను సువార్త యొక్క సారాంశము (2వ భాగము) వీడియోను చూడండి: 8:24-9:13


ఆ తరవాత యేసు శిష్యులు ఈ లోకంలో కొనసాగించాల్సిన పనిని విశదపరిచే ఒక ఉపసంహారంతో ఈ గ్రంథం ముగిసింది. శిష్యులలో కొంతమంది చేపలు పడుతూ ఉన్నారు కాని వారికేమీ దొరకడంలేదు. అప్పుడు యేసు ఆ సముద్ర తీరంలో వారికి కనిపించాడు. అయితే వారు ఆయన్ని గుర్తుపట్టలేదు. తమ పడవకు అవతలి వైపున వల వేయమని ఆయన వారికి చెప్పాడు.

వారు ఆయన మాటకు విధేయత చూపినప్పుడు చాలా ఎక్కువ చేపల్ని వారు పట్టగలిగారు. అప్పుడు ఆయన యేసు అని వారు గ్రహించారు. ఇక్కడ యేసుకు శిష్యత్వం చేయడం గురించి యోహాను ఒక సూచన చేస్తున్నాడు. ఆయన అనుచరులు తాము చేస్తున్న పని మీద కాకుండా, కేవలం యేసు స్వరం విని, ఆయన చెప్పిన మాటలకు లోబడినప్పుడు వారి పరిచర్య శక్తివంతంగా ఉంటుంది. అప్పుడే వారు తమ జీవితాల్లో ఆయన కార్యం జరిగించడం గమనిస్తారు.


## బైబిలు వివరణాత్మక చర్చ

**యోహాను 2:11; 4:54; 5:2-9, 6:1-14; 9:1-7; 11:43-44 చదవండి**
**చర్చించండి:** యోహాను సువార్త అంతటా ఏడుగురుల నమూనాలో యేసు పునరుత్థానం ఏ ప్రాముఖ్యతను కలిగి ఉంది?

**యోహాను 21:6-7 చదవండి**
**చర్చించండి:** శిష్యత్వాన్ని వివరించడానికి యోహాను యొక్క సువార్త చేపలను పట్టుకోవడం యొక్క గాధను అద్భుతంగా ఎలా ఉపయోగిస్తుంది?


7 సూచనలు
నీటిని ద్రాక్షారసంగా మార్చడం 2 అధ్యా
రోగి అయిన బాలుణ్ణి స్వస్థపరచడం 4 అధ్యా
పక్షవాయువు గల రోగిని బాగు చేయడం 5 అధ్యా
5000 మందికి ఆహారం పెట్టడం 6 అధ్యా
గుడ్డివానికి చూపునివ్వడం 9 అధ్యా
లాజరును తిరిగి లేపడం 11 అధ్యా
యేసు పునరుత్థానం
21 ముగింపు
వలను అవతల వైపు వేయండి!
యేసు అనుచరుల పని కొనసాగింది
యేసు!
శిష్యత్వపు సాదృశ్యం
యేసుకోసం ఎదురుచూసి ఆయన మాటకు లోబడినప్పుడు ఆయన అనుచరులు తమ పనిలో చాలా ప్రభావసహితంగా ఉంటారు.

# లేఖనాల పరిశోధన



## యోహాను సువార్త యొక్క సారాంశము (2వ భాగము) వీడియోను చూడండి: 9:13-9:59


తరవాత యేసు పేతురుతో మాట్లాడి అతణ్ణి యేసు ఉద్యమంలో ఒక ప్రత్యేకమైన నాయకునిగా నియమించాడు. అతడు కూడా ఒక రోజున తన ప్రాణాన్ని ఫణంగా పెట్టవలసి వస్తుందని చెప్పాడు. పేతురు ఉదంతానికి విరుద్ధంగా ఈ గ్రంథంలోని చివరి మాటలు ఈ గ్రంథం రచయిత మీద కేంద్రీకృతమయ్యాయి. అతడు యేసు ప్రేమించిన శిష్యుడు.

అతని బాధ్యత పేతురులాగా యేసు ఉద్యమానికి నాయకత్వం వహించడం కాదు. తన సుదీర్ఘమైన జీవితాన్ని సాక్షిగా చూపిస్తూ ఇతరులు యేసును నమ్మేలా జీవించడమే ఆయన అతనికిచ్చిన బాధ్యత. మెస్సీయ, దేవుని కుమారుడు అయిన యేసు అద్భుతమైన జీవితాన్ని గ్రంథస్తం చేయడం ద్వారా అతడు తన బాధ్యతను సరిగ్గా నిర్వర్తించాడు. యోహాను సువార్త మనకు ఇచ్చే సందేశం ఇదే.

## బైబిలు వివరణాత్మక చర్చ

**యోహాను 21:15-19 చదవండి**
**చర్చించండి:** యేసు యొక్క ఉద్యమంలో ఏ నిర్దిష్ట పాత్రను చేపట్టాలని యేసు పేతురును ఆదేశించాడు, మరియు పేతురు భవిష్యత్తు గురించి యేసు ఏమి సూచిస్తున్నాడు?

**యోహాను 21:20-24 చదవండి**
**చర్చించండి:** యేసు ప్రేమించిన శిష్యుని పాత్ర పేతురు పాత్రకు ఎలా భిన్నంగా ఉంటుంది మరియు అతడు ప్రాథమికంగా చేయవలసిన పని ఏమిటి?




యేసు ప్రేమించిన శిష్యుడు (21:20)
ఈ విషయాలన్నిటినీ రచించి వాటికి సాక్షిగా నిలిచిన శిష్యుడు.
(21:24)

# “బైబిల్ ప్రాజెక్ట్ ఇండియా వీడియో సిరీస్ మరియు శిష్యరికపు వనరులు.”




**“బైబిల్‌ను ఎలా చదవాలి** — ఈ 19 వీడియోలు బైబిల్ యొక్క ఆవిర్భావం (మూలాలు), అందులోని సారాంశం మరియు దాని ఉద్దేశ్యాన్ని వివరిస్తాయి. వీక్షకులు బైబిల్‌ను స్వయంగా చదవడానికి అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో ఇవి ఎంతో సహాయపడతాయి.”

**బైబిల్ ఇతివృత్తాలు** — బైబిల్ గ్రంథమంతటా అక్కడక్కడా కనిపిస్తూ, పునరావృతమయ్యే కీలకమైన ఆత్మీయ భావనలను ఈ సిరీస్ వివరిస్తుంది.




**ఆత్మీయ జీవులు** — వివిధ రకాల రహస్యమైన ఆత్మీయ జీవుల గురించి బైబిల్ ఏమి చెబుతుందో ఈ 7-వీడియోల సిరీస్ చర్చిస్తుంది.

**జ్ఞాన గ్రంథాల సిరీస్** — సామెతలు, ప్రసంగి మరియు యోబు గ్రంథాలలో కనిపించే జ్ఞానం యొక్క లోతులను మరియు సంక్లిష్టతలను ఈ సిరీస్ వివరిస్తుంది.




**రాజరిక యాజకుడు** — ప్రత్యక్షపు గుడారంలో సేవ చేస్తూ, పరిశుద్ధ స్థలాన్ని పరామర్శించే యాజకుల యొక్క విశిష్ట పాత్రను ఈ 6-భాగాల వీడియో సిరీస్ వివరిస్తుంది.

**తోరా / పంచకాండములు** — సృష్టి నుండి మానవాళి పతనం వరకు, మరియు దేవుని విమోచన ప్రణాళిక వరకు వివరించే ఈ 5 గ్రంథాలు... దేవుని గురించి మరియు మిగిలిన బైబిల్‌ను అర్థం చేసుకోవడంలో పాఠకులకు ఎంతో సహాయపడతాయి.




**పదాల అధ్యయనం** — బైబిల్ యొక్క మూల భాషలైన హెబ్రీ మరియు గ్రీకులోని కీలక పదాల యొక్క నిజమైన అర్థాలను ఈ విభాగం విశ్లేషిస్తుంది.

**లూకా-అపొస్తలుల కార్యములు మినీ సిరీస్** — యేసు జీవితం, మరణం మరియు పునరుత్థానాన్ని లూకా సువార్త వివరిస్తుంది; దానికి అనుబంధంగా ఉండే అపొస్తలుల కార్యములు ఆయన ప్రారంభించిన ఉద్యమం (సంఘం) గురించి వివరిస్తుంది.




**“శిష్యరికం కోసం, ఇంటరాక్టివ్ అభ్యాస పద్ధతులను ఉపయోగిస్తూ, బైబిల్ ప్రాజెక్ట్ వీడియోలతో కలిపి ఉపయోగించేందుకు రూపొందించబడిన బైబిల్ ఆధారిత సమూహ అధ్యయన సామాగ్రి.”**







**“ఉచిత వనరులను వీక్షించడానికి లేదా డౌన్‌లోడ్ చేసుకోవడానికి, స్కాన్ చేయండి:”**

Scan To Save




Scan To Save

**యానిమేటెడ్ సంభాషణలు (Animated Dialogues) — ప్రతి పాఠం ఒక ఇతివృత్తం (theme) ఆధారిత యానిమేటెడ్ సంభాషణతో ప్రారంభమవుతుంది. పాల్గొనేవారు బైబిల్‌తో మమేకమవ్వడానికి మరియు దైవవాక్యాన్ని తమ నిజ జీవితానికి అన్వయించుకోవడానికి (అనుసంధానించడానికి) ఇది అవసరమైన చర్చలకు బాటలు వేస్తుంది.**

# లేఖనాల పరిశోధన

## బైబిలు ప్రాజెక్టు వీడియోల ఆధారంగా సమూహ అధ్యయన పాఠ్యప్రణాళిక

## బైబిలు పుస్తకాల ద్వారా ఒక ప్రయాణం

ఆదికాండం
నిర్గమకాండం-లేవీకాండం
సంఖ్యాకాండం-ద్వితీయోపదేశకాండం
యెహోషువ-న్యాయాధిపతులు
1-2 సమూయేలు
1-2 రాజులు
రూతు-1-2 దినవృత్తాంతములు
యిర్మీయ-యెజ్ర-నెహెమ్యా
ఎస్తేరు-దానియేలు
యెషయా
యెహెజ్కేలు
హోషేయ-యోవేలు
ఆమోసు-ఓబద్యా
యోనా-నహూము
మీకా-జెకర్యా
హబక్కూకు-జెఫన్యా
హగ్గయి-మలాకీ
కీర్తనలు-సామెతలు
యోబు-పరమ గీతములు
ప్రసంగి-విలాపవాక్యములు
మత్తయి
మార్కు
యోహాను
లూకా
అపొస్తలుల కార్యాలు
రోమీయులకు
1-2 కొరింథీయులకు
గలతీయులకు-ఎఫెసీయులకు
ఫిలిప్పీయులకు-కొలస్సీయులకు
1-2 థెస్సలొనీకయులకు
1-2 తిమోతి
తీతు-ఫిలేమోను
హెబ్రీయులకు-యాకోబు
1-2 పేతురు
1-3 యోహాను-యూదా
ప్రకటనలు

ఈ శ్రేణిలోని దృశ్యరూపాలు బైబిల్ ప్రాజెక్ట్‌లోని మా స్నేహితుల అనుమతితో ఎక్విప్పర్స్ ద్వారా రూపొందించబడ్డాయి. మరిన్ని సంబంధిత వనరుల కోసం:

BibleProject.com • YouTube.com@BibleProject • equippers.in

©2026 Equippers

In collaboration with Bible Society of India

## “లేఖనాల పరిశోధన”కు స్వాగతం

యోహాను సువార్త అనే గ్రంథంపై ఈ అధ్యయనం “లేఖనాల పరిశోధన” అనే పెద్ద సంకలనంలో ఒక భాగం. బైబిల్ ప్రాజెక్ట్ బుక్ సమరీ ఆన్లైన్ వీడియోల లైబ్రరీలో నిర్మించబడి, ఇది ఆ పుస్తకం యొక్క నిర్మాణం, చిత్రీకరణ, దాని ఉద్దేశాలను గూర్చి వివరిస్తూనే యేసు దగ్గరకు మనల్ని నడిపించే విస్తృతమైన బైబిల్ గాథలో తన స్థానం ఏమిటో వెల్లడిస్తుంది. ఈ గ్రూపు అధ్యయన వనరులు వివిధ వయస్కుల వారి బైబిల్ పరిజ్ఞానానికి అనుకూలంగా ఉంటాయి. మీకు ఉన్న ప్రతి ప్రశ్నకు జవాబును చూపలేకపోవచ్చు గానీ అవి మీ జీవిత ప్రయాణంలో మిమ్మల్ని ముందుకు నడిపించడానికి మాత్రం సహాయకరంగా ఉంటాయి.

## బైబిలు పుస్తకాల సారాంశ వీడియోలు

2014లో ప్రవేశపెట్టబడిన బైబిల్ ప్రాజెక్ట్ పుస్తకాల సారాంశాలు డిజిటల్ యుగ విద్యార్జనలో ఒక సంచలనం సృష్టించాయి. సాధారణ సంభాషణలోని భాషను ఉపయోగించడం, అదే సమయంలో నమ్మకమైన బైబిల్ జ్ఞాన సముపార్జనతో కూడిన ఈ వీడియోలు, వీక్షించేవారు బైబిల్ని తమకై తాము చదివి అధ్యయనం చేయడానికి సహాయపడే జ్ఞానసంపదను, అంతర్దృష్టిని కలిగి ఉన్నాయి. వీడియోలు క్లుప్తంగా సూటియైన తలంపుల్ని అందించేవి అయినప్పటికీ అవి కొన్ని లోతైన సంక్లిష్టతను కలిగి ఉండవచ్చు. అలాంటివాటిని మరింత జాగ్రత్తగా అధ్యయనం చేసినప్పుడు అవి మనకు బాగా అర్థమవుతాయి. ఈ వీడియో సారాంశాలు ఇంగ్లీష్, ఇంకా 9 భారతీయ భాషలలో అందుబాటులో ఉన్నాయి.

equippers
www.equippers.in

In collaboration with
BSI
Bible Society of India

978-93-6819-981-6